www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక


SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 192 | హైదరాబాద్ | మంగళవారం | 04-11-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## మా బాధలో తోడుండేవారు ఇపుడు బాధలో ఉండటం బాధాకరం

- **కవి, గాయకులు పిన్నింటి రత్నం**

మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులుహరీష్ రావు తండ్రి కీర్తి,శే,తన్నీరు సత్యనారాయణ ఇటీవల మరణించినందున ఈరోజు హైదరాబాద్ లో హరీష్ రావు స్వగృహంలో పరామర్శించి సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కవి గాయకులు, పిన్నింటి రత్నం మరియు సాంస్కృతిక సారధి టీమ్ లీడర్ శ్యామ్ సుందర్, పన్నీరు శ్రీనివాస్, సనువాల కనకయ్య,ఎల్ల సిద్దులు, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



## తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు

**సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత ఆగ్రహం**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఆపి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు**

**తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు పత్తి కొనాలని డిమాండ్**



**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో వారిని దారుణంగా మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో అధికారులు సృష్టిస్తున్న ఇబ్బందుల వల్ల రైతులు గిట్టుబాటు ధర కోల్పోయి, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తేమ సాకుతో సీసీఐ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో దిక్కు లేక రైతులు తమ పంటను

..మిగతా 2లో

## ఒక్క క్షణం ఏం జరుగుతుందో అర్థం కాలేదు..

**చేవెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లోడుతో వెళుతున్న లారీ**

**ప్రమాదంలో స్వల్ప గాయాలతో తృటిలో తప్పించుకున్న కండక్టర్**

**బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా 72 మంది ప్రయాణికులు**





# ఘోర రోడ్డు ప్రమాదం

**బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

## రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆర్టీసీ బస్సును ఢీకొని, మీద పడిన కంకర లారీ**

**ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి**

**మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతో పాటు మహిళలు, చిన్నారి**

**ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు, ముగ్గురి పరిస్థితి విషమం**

**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ, బస్సుపై బోల్తా పడింది. లారీలోని కంకర మొత్తం ప్రయాణికులపై

..మిగతా 2లో

## రంగారెడ్డి ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

**సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశం**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వులు**

**ప్రమాదంపై మంత్రి పొన్నం, ఏపీ నేతలు పవన్, లోకేశ్ స్పందన**

**మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ సానుభూతి**





## ఘోర బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ స్పందన

**ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొని 19 మంది మృతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్, కేటీఆర్**

**బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్**

02

## ఈ వారం రోజులు చాలా కీలకమైన సమయం..

**జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం**

**ఏ ఒక్క నాయకులు కూడా ఎలాంటి నిర్లక్ష్యం వద్దు**

**ఎన్నికల వ్యూహాలు పకడ్బందీగా ఉండాలి : టీపీసీసీ మహేశ్ గౌడ్**



**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ఆయన సమావేశమై, ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు చేశారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "ఇది చాలా కీలకమైన సమయం. ఈ వారం రోజులు ఎన్నికల ఫలితాలను నిర్ణయించే రోజులు.

..మిగతా 2లో

## రేవంత్ రెడ్డీ, నువ్వెంత..

### మాగంటి సునీతకు మేం అండగా ఉన్నాం

**బోరబండలో కేటీఆర్ రోడ్డు షో**

**సునీతకు కేసీఆర్, కేటీఆర్, విష్ణు అండగా ఉన్నారని వ్యాఖ్య**

**కాంగ్రెస్ గూండాగిరి చేస్తే అరగంటలో మీ ముందు ఉంటామని హామీ**



**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

"హిట్లర్ వంటి పెద్ద పెద్దవారే చరిత్రలో కలిసిపోయారు, ఇక నువ్వెంత రేవంత్ రెడ్డి, నీ బ్రతుకెంత!" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో రోడ్ షో నిర్వహించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లికి వచ్చిన బుల్డోజర్ రేపు జూబ్లీహిల్స్‌కు రాకుండా ఉండాలంటే మాగంటి సునీతను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మాగంటి సునీత ఒక ఆడపిల్ల అని, ఆమె కష్టమొచ్చి చెప్పుకుంటే, బయటకు వస్తుందా అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని, కానీ ఆమెకు తామంతా అండగా

..మిగతా 2లో



## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**ఈ దుర్ఘటనలో 24 మంది దుర్మరణం**

**మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం**

**గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం**

**ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన**

02

## తేమ పేరుతో పత్తి రైతులను
# దోచుకుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి**

ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు. ఈ ప్రాంతంలో బీజేపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది" అని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఆపి, తక్షణమే రైతుల సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని గిట్టుబాటు ధరకు సీసీఐ కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంతకుముందు ఆదిలాబాద్‌కు చేరుకున్న కవితకు తెలంగాణ జాగృతి నాయకులు, ఆదివాసీలు గుస్సాడీ నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రైతులు, ఆదివాసీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## ఈ వారం రోజులు చాలా
# కీలకమైన సమయం..

**మొదటిపేజీ తరువాయి**

ప్రతి నాయకుడు తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి. చిన్న నిర్లక్ష్యం కూడా చేయకూడదు," అని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలుగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. "మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తే, మన విజయాన్ని ఎవరూ ఆపలేరు," అని ఆయన అన్నారు. అలాగే, ఇంటింటి ప్రచారం, వీధి స్థాయి ప్రచారంలో పార్టీ నాయకులు మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. "మీరందరూ అనుభవజ్ఞులైన నాయకులు. ప్రజలను కాంగ్రెస్ వైపు ఎలా నడిపించాలో మీకు బాగా తెలుసు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభ్యర్థిలా పని చేయాలి. ఫలితం మనకు అనుకూలంగానే వస్తుంది, మంచి మెజారిటీతో గెలుస్తాం," అని మహేశ్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.



# రేవంత్ రెడ్డీ, నువ్వెంత..
## మాగంటి సునీతకు మేం అండగా ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్, విష్ణువర్ధన్ రెడ్డి, తాను ఆమెకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పక్కనే తెలంగాణ భవన్ ఉందని, అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ ముందు ఉంటామని, కాంగ్రెస్ నాయకులు వచ్చి గూండాగిరి చేస్తే గల్లా పట్టి నిలదీస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఓటు వేయకుంటే పథకాలు రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని, అది రేవంత్ రెడ్డి సొంత డబ్బుతో ఇస్తున్నారా అని ప్రశ్నించారు. హైడ్రా బాధితులను చూస్తే ప్రతి ఒక్కరి కళ్ల వెంట నీళ్లు వస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో వేలాది మంది పేదల ఇళ్లను కూల్చివేశారని ఆయన మండిపడ్డారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే కారు గుర్తుకు ఓటేసి సునీతను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కరిని కూడా మోసం చేయకుండా విడిచిపెట్టదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంకా అమలు చేయడం లేదని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకు పేదల ఇళ్లు కూలగొట్టారని ఆయన ఆరోపించారు.



# ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

పడటంతో చాలా మంది దాని కింద చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి, తిరిగి హైదరాబాద్‌లోని కార్యాలయాలు, కళాశాలలకు వెళ్తున్న వారే వీరిలో అధికంగా ఉన్నారు. ప్రయాణికుల ఆర్తనాదాలతో ప్రమాద స్థలం హృదయవిదారకంగా మారింది.

మృతుల్లో బస్సు డ్రైవర్ దస్తగిరి, లారీ డ్రైవర్ సహా 12 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో కంకరను తొలగించి, అందులో చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు కండక్టర్ రాధ సహా 15 మందిని సురక్షితంగా కాపాడారు. ఈ క్రమంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కూడా గాయపడ్డారు.

క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్షతగాత్రులకు అత్యున్నత వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. మృతులందరి పోస్టుమార్టం ఉస్మానియా ఆసుపత్రిలో ఒకేచోట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా హైదరాబాద్‌బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.



## రంగారెడ్డి ప్రమాదంపై
# సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

- **సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశం**
- **క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**
- **గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వులు**
- **ప్రమాదంపై మంత్రి పొన్నం, ఏపీ నేతలు పవన్, లోకేశ్ స్పందన**
- **మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ సానుభూతి**

**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

రంగారెడ్డి జిల్లాలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వార్త తెలియగానే ఆయన తక్షణమే స్పందించి, సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని ఉన్నతాధికారులను సూచించారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటమే ప్రథమ కర్తవ్యమని సీఎం స్పష్టం చేశారు. గాయపడిన వారిని వెంటనే హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించి, అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీలను ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరారు. బాధితుల కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరిస్థితి విషమంగా ఉన్న వారిని కాపాడేందుకు నిపుణులైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనను ఒక 'హెల్త్ ఎమర్జెన్సీ' తరహాలో పరిగణించి, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆర్టీసీ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోవాలని ఆదేశించారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని పవన్ కల్యాణ్ కోరారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు నారా లోకేశ్ పేర్కొన్నారు.




## ఒక్క క్షణం ఏం జరుగుతుందో
# అర్థం కాలేదు..

- **చేవెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లోడుతో వెళుతున్న లారీ**
- **ప్రమాదంలో స్వల్ప గాయాలతో తృటిలో తప్పించుకున్న కండక్టర్**
- **బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా 72 మంది ప్రయాణికులు**

- **చేవెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లోడుతో వెళుతున్న లారీ**
- **ప్రమాదంలో స్వల్ప గాయాలతో తృటిలో తప్పించుకున్న కండక్టర్**
- **బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా 72 మంది ప్రయాణికులు**

**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై బస్సు కండక్టర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. మీర్జాగూడ వద్దకు బస్సు రాగానే ఏం జరుగుతుందో క్షణంపాటు అర్థం కాలేదని, కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న కండక్టర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియాతో మాట్లాడుతూ, బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా మొత్తం 72 మంది ప్రయాణికులు ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌బీజాపూర్ జాతీయ రహదారి 163పై మీర్జాగూడ వద్ద ఈ రోజు ఉదయం తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ధాటికి బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దాని కింద కూరుకుపోయారు. ఈ దుర్ఘటనలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్‌కు చెందిన బండప్ప, లక్ష్మీ దంపతులు మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల అనాథలయ్యారు. తల్లిదండ్రుల మరణంతో ఆ చిన్నారులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో అక్కడున్న వారి హృదయాలు బరువెక్కాయి.



## ఘోర బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ స్పందన

- **ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొని 24మంది మృతి**
- **మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్, కేటీఆర్**
- **బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
- **గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్**



**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన తీరు కలచివేసిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందడం, అనేక మంది గాయపడటం పట్ల సంతాపం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

- **రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం**
- **ఈ దుర్ఘటనలో 24 మంది దుర్మరణం**
- **మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం**
- **గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం**
- **ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన**



**తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్**

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం ప్రకటించింది. ఈ వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బాధితుల కుటుంబ సభ్యులకు ఇప్పటికే సమాచారం అందించినట్లు చెప్పారు. మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు సకాలంలో అప్పగించేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని ఆయన వివరించారు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 3 ప్రతినిధి**

తొగుట మండల కేంద్ర పరిధిలోని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి తొగుట మండలం లబ్ధిదారులకు 9 లక్షల 46 వేల 500 రూపాయిల విలువ చేసే చెక్కులను 23 మంది లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ,లక్షల మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొగుట మండలం నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు




# నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 3 ప్రతినిధి**

తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో లబ్ధిదారురాలు ప్రవళిక సురేష్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఈరోజు గృహప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లును తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గృహప్రవేశంలో భాగంగా రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి నూతన ఇల్లును ప్రారంభించారు

అనంతరం ప్రవళిక సురేష్ దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. మిగతా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు ప్రోత్సాహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందన్నారు. రూ.5 లక్షలతో నియోజకవర్గంలో 3,500 ఇండ్ల చొప్పున దశల వారీగా ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించిన పాపాన పోలేదని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారుఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తాజామాయి సర్పంచ్ నర్సింలు గౌడ్, దుబ్బాక నియోజకవర్గ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), తొగుట మాజీ ఎంపీపీ గంటా రేణుక రవీందర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య,



గ్రామ అధ్యక్షులు చీకట్ల స్వామి, మాజీ ఎంపిటిసి కానుగంటి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, కూచ మహిపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, రాంపూర్ రమేష్, కోమటిరెడ్డి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## హరీష్ రావు ను పరామర్శించిన రాష్ట్ర నాయకులు

- **సత్యనారాయణ మృతి బాధాకరం ముస్త్యాల బాల్ నర్సయ్య**

**చేర్యాల, నవంబర్ 3 (సిద్దిపేట పవర్)**

హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి చాలా బాధాకరమైన విషయం అని బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య తెలిపారు..ఈరోజు వారు హరీష్ రావు హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమయంలో గొప్ప నాయకుడు అయిన హరీష్ రావు కి బి.ఆర్.ఎస్. కార్యకర్తలు, నాయకులు అందరూ అండగా నిలవాలి అని విజ్ఞప్తి చేశారు.. పరామర్శించిన వారిలో చేర్యాల బి. ఆర్. ఎస్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, శివగారి అంజయ్య, గిరి పాల్గొన్నారు..

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను పరామర్శించిన జాతీయ మాల మహానాడు ర్యాకం శ్రీరాములు. కాల్వ నరేష్

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 3 ప్రతినిధి**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక. ర్యాకం శ్రీరాములు కాల్వ నరేష్.తునికి సురేష్ .ప్రభాకర్ కలిసి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరుహరీష్ రావు ను పరామర్శించి తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు



## కూడవల్లి రామలింగేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 3 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి పల్లి మండలంలోని కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో కార్తీకమాస సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాకేతూ శర్మ మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా భక్తులు మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వరన్ కి ప్రత్యేకంగా అభిషేకం చేశారు. కార్తీక మాసం సందర్భంగా మహిళా సోదరీమణులు దీపాలతో ప్రత్యేకమైన పూజలు చేశారు.కూడవల్లి ఆలయానికి దక్షిణ కాశీగా పేరుంది.రామలింగేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా గర్భగుడిలో ఉన్న రామలింగేశ్వరునికి



అభిషేకం చేసి భక్తులు పూలతో కుంకుమార్చనతో పూజలు చేసి ఆ ఆ శివుని అనుగ్రహంతో ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సంపదలతో ఆరోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతుని మహాదేవుని ప్రార్థిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సాకేత్ శర్మ పేర్కొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలి

- **బీఎస్పీ దుబ్బాక నియోజక వర్గం ఉపాధ్యక్షులు బండ నర్సింలు పెద్ద చీకోడు డిమాండ్**

**సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్03 ప్రతినిధి**

బహుజన్ సమాజ్ పార్టీ దుబ్బాక పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ మొన్న జిల్లాలో కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు బిజెపి కాంగ్రెస్ రెండు బీసీల వ్యతిరేక పార్టీలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మోతె నర్సింలు అసెంబ్లీ అధ్యక్షులు పోతారం సుద్దాల రాజు. పెద్ద చీకోడు బండ నర్సింలు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



## తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 3 ప్రతినిధి**

హైదరాబాద్. మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు హైద్రాబాద్ లోని వారి నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భం లో చైర్మన్ వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యులు నెనావత్ రాంబాబు నాయక్,జిల్లా శంకర్,కొంకటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



## హలో మాలచలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నావంబరు 3ప్రతి నిది**

అక్బర్ పేట్ భూంపల్లి మండలకేంద్రం లో విలేకరుల సమావేశం లో జాతీయ మాలమహానాడు డా. అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకుతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈరోజు హలో మాలచలో ఢిల్లీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ కు బాబాసాహెబ్ అంబెడ్కర్ పేరు పెట్టాలి కరెన్సీ నోట్లపైఅంబెద్కర్ ఫొటో ముద్ర చేయాలి 12అంశాలు తో కూడిన షరతులు ఉన్నాయి వర్గీకరణ రోస్టర్ విధానంపైన 99జీవో తదితర ఆశంషాలు నవంబర్ 25 26న జరిగే రాజ్యాంగ రక్షణ సాధన సభ ను తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్ర ల నుంచి మాలమహానాడు నాయకులు అందరు వచ్చి మన హక్కులు సాధించే వరకు ఢిల్లీలో జంతరు మంతరు లో జరిగే సభకు



అన్ని విపక్షాలు అఖిల పక్షాలు వివిధ రాజకీయ పార్టీ లు వచ్చి మాలల సభకు మద్దత్తు ఇవ్వాలని కోరుతున్నాం లేని పక్షం లో రాష్టంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ లకు మాలలు గద్దె దించే వరకు పోరాటం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ జాతీయ కార్యదర్శి బైరి రమేష్ అన్నారు ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చిప్పల నర్సింగరావు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్ పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టీమల్ల సమ్మయ్య మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి కాల్వ నరేష్ తునికి సురేష్ కౌడిపల్లి మండలఅధ్యక్షులు కుమార్ ప్రభాకర్ ఉసిల్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో ఆకాతాయిలు మధ్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

- **స్థానిక ఎస్సై జై. కృష్ణా రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆకతాయిలు మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్నారని ఫిర్యాదులు రాగా మండలంలోని గొల్లపల్లి, మునిగడప,జగదేవపూర్ అలీ రాజ్ పేట ఇతర గ్రామాల పాఠశాలలను రాత్రి సమయంలో విజిట్ చేయడం జరిగింది. ఎవరైనా పాఠశాలల్లో రాత్రిపూట మద్యం సేవిస్తూ కనపడితే డాయిల్ 100 లేదా ఎస్సై కి ఫోన్ చేయగలరు. పాఠశాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.




## గద్దర్ ఫౌండేషన్ కు మూడు ఎకరాల స్థలం వెంటనే కేటాయించాలి

- **గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్యకిరణ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 3 ప్రతినిధి**

గద్దర్ స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే ప్రభుత్వం విడుదల చెసిన జిఒ ప్రకారం గద్దర్ పౌండేషన్ కు 3 కొట్లు వెంటనే విడుదల చేసి 3 ఎకరాల స్థలం కేటాయించాలి అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి వినతిపత్రాన్ని అందజేసిన గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్య కిరణ్ అనంతరం చైర్మన్ వెంకటయ్య వారితో మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్ తో మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి స్మృతివనాన్ని ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యులు నెనావత్ రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,దళిత బహుజన ఫ్రంట్ కార్యదర్శి శంకర్,జర్నలిస్టుఆస శ్రీరాములు. తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ఉజ్జయిని టెంపుల్ లో కార్తీక మాస ఉత్సవాలు

- **పాల్గొన్న జిల్లా కలెక్టర్, నార్త్ జోన్ డీసీపీ**

**సికింద్రాబాద్, నవంబర్ 03 ( సిద్దిపేట పవర్ ) :**

కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు, పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ లు ఆలయంలో దీపాలు వెలిగించి, స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలను నాటారు. కార్తీక మాస మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్ లో భాగంగా చిన్నారుల కూచిపూడి నృత్యాలు అందరిని అలరించాయి.ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమాలే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా..

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 3 ప్రతినిధి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట డివిజన్‌లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పేట డివిజన్ పరిధిలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, చేగుంట,అక్బర్ పేటభూంపల్లి మండలల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర లో పాల్గొని డోర్ టు డోర్ ప్రచారం చేసారు. ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను.. సంక్షేమ పథకాలను వివరించారు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..“ప్రజల ఆశయాలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీదే. అభివృద్ధి, సంక్షేమం అందించే చేతి గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలుపించాలని కోరారు ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్. భీమ్ రావు నియోజకవర్గం అక్బర్ పేటభూంపల్లి, చేగుంట మండలల నాయకులు..కార్యకర్తలు.. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు*..




## ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందివ్వాలి..



- **సెలెబస్ పూర్తి కావొస్తున్న ఇంటర్ విద్యార్థులకు అందని పాఠ్య పుస్తకాలు.**
- **పుస్తకాలు అందించ కుంటే ఆందోళన చేపడుతాము..**
- **జిల్లా విద్యాధికారిని కలసి వినతి పత్రం ఇచ్చిన బి ఆర్ ఎస్ వి నేతలు..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి కోసం లక్ష్మి కావాలి కాని సరస్వతి వద్దన్నట్టు వ్యవహరిస్తుందని బి ఆర్ ఎస్ వి సిద్దిపేట నేతలు నవీన్ గౌడ్, రెడ్డి యాదగిరి లు అన్నారు.2025 26 విద్యా సంవత్సరం మొదలై ఆరు నెలలు గడుస్తున్నా కనీసం ఇంటర్ విద్యార్థుల కు పాఠ్య పుస్తకాలు అందివ్వలేదని మండిపడ్డారు. సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జిల్లా DIEO ని కలిసి వినతిపత్రం పత్రం అందజేశారు. సరైన పుస్తకాలు లేక విద్యార్థులు తమ విలువైన సమయాన్ని జీవితాన్ని కోల్పోతున్నారని మండి పడ్డారు. వెంటనే అన్ని కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయాలనీ కోరారు. లేని యెడల రాష్ట్రమంతటా బి ఆర్ ఎస్ వి నాయకులం విద్యార్థులతో కలిసి అధికారుల కార్యాలయాలు , ఎమ్మెల్యే, మంత్రుల కార్యాలయాల ముట్టడికి వెనుకడమన్నారు..BRSV సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి. BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకటి నవీన్ గౌడ్. BRSV సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్ యాదవ్. BRSV సిద్దిపేట పట్టణ అధ్యక్షులు గరపల్లి మహిపాల్ గౌడ్ నంగునూర్ మండల BRSV సమన్వయ కర్త తప్పేట పర్శరాములు. ఏలేటి అనిల్ రెడ్డి.గణపురం సాయి కుమార్. జానకి చందు చిలపూర్ రాజు



## కార్తీక సోమవారం సందర్భంగా కోటి లింగాల ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు యువతులు









# సిద్దిపేటలో సదర్ సయ్యాట అంగరంగ వైభవంగా

**సిద్దిపేట నవంబర్03:**

సిద్దిపేట పట్టణంలోని 17వ వార్డు వివేకానంద కాలనీ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సయ్యాట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన దున్నలు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. యాదవ సంఘం నాయకులు, కుల సంఘ సభ్యులు, పట్టణ కౌన్సిలర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. యాదవ సంఘం యువ అధ్యక్షులుగా దాసరి నరేష్ యాదవ్, దాసరి పరమేష్ యాదవ్, సమన్వయం వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో గొల్ల సుద్దుల ఆటలు, మహిళల నాట్య ప్రదర్శనలు, సదర్ సయ్యాటలో భాగంగా జరిగిన ఆటపాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రధాన అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి గారు హాజరై సాంస్కృతిక వైభవాన్ని అభినందించారు. కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సందడిని మరింత పెంచారు.










## గంగపుత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్ట ప్రారంభంలో గంగ భవాని కమాన్ భూమి పూజ కార్యక్రమం

**సిద్దిపేట నవంబర్ 3, న్యూస్.**

చిన్నకోడూర్ మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మయ్య గంగపుత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నాడు పెద్ద చెరువు కట్ట ప్రారంభంలో గంగ భవాని కమాన్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.పలువురు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద చెరువు కట్టపై పలు పుణ్యక్షేత్రాలు ఉండడం పై హర్షం వ్యక్తం చేశారు. కాటమయ్య గుడి, మైసమ్మ గుడి ,గంగమ్మ గుడి, హనుమాన్ దేవాలయాలు ఉండడంతో ఆధ్యాత్మిక శోభ అవతరించిందని తెలిపారు. అందువలనే భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఆయా కుల సంఘాల నాయకులు, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## గద్దర్ ఫౌండేషన్ కు మూడు ఎకరాల స్థలం వెంటనే కేటాయించాలి

- **గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్యకిరణ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 3 ప్రతినిధి**

గద్దర్ స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే ప్రభుత్వం విడుదల చెసిన జిఒ ప్రకారం గద్దర్ పౌండేషన్ కు 3 కొట్లు వెంటనే విడుదల చేసి 3 ఎకరాల స్థలం కేటాయించాలి అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి వినతిపత్రాన్ని అందజేసిన గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్య కిరణ్ అనంతరం చైర్మన్ వెంకటయ్య వారితో మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్ తో మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి స్మృతివనాన్ని ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యులు నెనావత్ రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,దళిత బహుజన ఫ్రంట్ కార్యదర్శి శంకర్,జర్నలిస్టుఆస శ్రీరాములు. తదితరులు పాల్గొన్నారు_



# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయం







- **కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ**
- **నవీన్ యాదవ్ గెలుపును ఎవరు ఆపలేరు**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టిన సిద్దిపేట నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ @ఈ రోజు జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా నేడు షేక్ పేట డివిజన్ పరిధిలో బృందావన కాలనీ మరియు సమతా కాలనీ లోని పరిధిలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌ శ్రీ పూజల హరికృష్ణ గారు మరియు సిద్దిపేట నియోజిక వర్గం నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు,కాలీముద్దీన్,బొమ్మల యాదగిరి,కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్,వాహిద్ ఖాన్, గార్లతో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఇంటింటి తిరిగి విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా సిద్దిపేట నియోజిక ఇంచార్జ్ గౌ పూజల హరికృష్ణ గారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గత పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ పార్టీ స్థానిక ప్రజలకు నీళ్లు, డ్రైనేజ్, విద్యుత్ సమస్యలతో నానా ఇబ్బందులులకు గురి అవుతున్నారు. అభివృద్ధి చేయల మళ్ళీ ఏ మొహం పెట్టుకొని ఓట్ల కోసం తిరుగుతున్నారని అన్నారు జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పదేళ్ల పాటు అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి చేతి గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు గోపిక్రిష్ణ,వాహబ్,ఎర్ర మహేందర్,కరుణాకర్ భాగన్న,ఎల్ల శ్రీనివాస్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,ప్రవీణ్ అశోక్,ప్రవీణ్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు మరియు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు....